




APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com








సంపుటి :9 సంచిక : 225 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 20-01-2023 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-


# జూన్ నాటికి ఉన్నత విద్యాశాఖలో పోస్టులు భర్తీ చేయాలి: సీఎం జగన్



**అమరావతి :** ఉన్నత విద్యాశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఏ సాంబశివారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే సి రెడ్డి, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రారెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**డిగ్రీ విద్యార్థుల నైపుణ్యం పెంచాలి..**

డిగ్రీ చదువుతున్నవారి నైపుణ్యాలను బాగా పెంచాలి. వివిధ కోర్సులను పాఠ్యప్రణాళికలో ఇంటిగ్రేట్ చేయాలి. విదేశాల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సులను పరిశీలించి వాటిని కూడా ఇక్కడ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి. జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ ఉండాలి. సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్ కరిక్యులమ్‌లో భాగం కావాలి. ఈ తరహా కోర్సుల వలన డిగ్రీ పూర్తయ్యేనాటికి స్వయం ఉపాధి అందుతుంది. ప్రఖ్యాత కాలేజీల కరిక్యులమ్ చూసి, వాటిని మన దగ్గర అమలయ్యేలా చూడాలి. స్వయం ఉపాధిని కల్పించే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలతో ఈ కోర్సుల కోసం టైఅప్ చేసుకోవాలి. రిస్క్ ఎనాలసిస్, బ్యాంకింగ్, రిస్క్ మేనేజిమెంట్, రియల్ ఎస్టేట్ వంటి కోర్సులపై దృష్టి పెట్టాలి. వచ్చే జూన్ నాటికి పాఠ్యప్రణాళికలో ఈ కోర్సులు భాగం కావాలి.

**పోస్టులు భర్తీకి గ్రీన్ సిగ్నల్..**

ఉన్నత విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాము. ఈ ఖాళీల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. కోర్టు కేసులను వీలైనంత త్వరగా పరిష్కారం చేసుకుని జూన్ నాటికి నియామక ప్రక్రియను ప్రారంభించేలా చూడాలి. ఉన్నత విద్యాశాఖలో పెద్ద ఎత్తున సంస్కరణలు చేపడుతున్నాము. ఈ నేపథ్యంలో సిబ్బంది భర్తీ కూడా త్వరితగతిన చేపట్టాలి. ఆ మేరకు మరింత చురుగ్గా పనిచేయాలి.

**కాలేజీల్లో ప్రమాణాలు పెరగాలి..**

ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రతి కాలేజీలో కూడా బోధనపరంగా, వసతులు పరంగా నాణ్యత పెరగాలి. ప్రతి విద్యా సంస్థ కూడా నాక్ అక్రిడిటేషన్ సాధించాలి. మూడేళ్లలో కాలేజీల ప్రమాణాలు పెంచుకునేలా వారికి చేయూత నివ్వాలి. ఒక్కో ఏడాది ఒక్కో లక్ష్యాన్ని అందుకుంటూ మూడేళ్లలో ప్రమాణాలు పెంచుకోవాలి. మూడేళ్ల తర్వాత కచ్చితంగా ఉన్నత విద్యాశాఖలోని విద్యాసంస్థలు నాక్ అక్రిడిటేషన్ సాధించాలి. అలా సాధించలేని పక్షంలో సంబంధిత కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది.

**175 స్కిల్ సెంటర్లు ఏర్పాటు..**

కళాశాలల్లో కోర్సులన్నీ నేటి అవసరాలకు తగిన విధంగా రూపొందించాలి. కళాశాలలకు అనుమతుల విషయంలో కూడా యూనిఫామ్ పాలసీ ఉండాలి. వివిధ కోర్సులకు సంబంధించిన కరిక్యులమ్ అందించే బాధ్యత స్కిల్ యూనివర్సిటీ తీసుకోవాలి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాము. ఆయా జిల్లాల్లో అందుబాటులో ఉన్న పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు ఏర్పాటు చేయాలి. హై ఎండ్ స్కిల్స్‌లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేయాలి.

కోడింగ్, క్లౌడ్ సర్వీసెస్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెట్టాలి. విద్యార్థులకు సర్టిఫికేషన్ ఉంటేనే ఎంప్లాయిమెంట్ పెరుగుతుంది. ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలు కలిపి కరిక్యులమ్ రూపొందించాలి. సోలార్ పార్కులు, సోలార్ మోటార్లు, ప్యానెల్స్ రిపేరు వంటి వాటిలో నైపుణ్యం కొరత చాలా ఎక్కువగా ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఇవి అందుబాటులో ఉండాలి. ఈ మేరకు కోర్సులు, కరిక్యులమ్, శిక్షణ ఉండాలి. వచ్చే జూన్ లక్ష్యంగా ఈ తరహా కోర్సులు ఏర్పాటు చేయాలి.

కొన్ని ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో బోధన, వసతులు తీసికట్టుగా ఉన్నాయని, మరికొన్ని కాలేజీలు మోసపూరిత చర్యలకు దిగుతున్నాయని సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలో బోధన సిబ్బంది, వసతి, సౌకర్యాలను ప్రమాణంగా తీసుకోవాలని, అందులో చదివే విద్యార్థుల హాజరును మరొక ప్రమాణంగా తీసుకుని ఆయా కాలేజీలపై ఒక నిర్ణయానికి రావాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. బోధన సిబ్బంది సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి తిరుపతి, విశాఖపట్నంలో ఉన్న అకడమిక్ స్టాఫ్ కాలేజీని బలోపేతం చేయడం సహా సెంట్రల్ ఆంధ్రా పరిధిలో ఒక చోట అకడమిక్ స్టాఫ్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.

డ్రాప్ అవుట్ పరిస్థితి ఉండకూడదు..

పిల్లలు చదువులు ప్రారంభించిన తర్వాత ఏ దశలోనూ డ్రాప్ అవుట్ అన్న పరిస్థితే రాకుండా ఈ ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంది. పిల్లలను బడికి పంపితే చాలు.. నేరుగా తల్లి అకౌంట్‌లోకి అమ్మ ఒడి పథకం ద్వారా డబ్బు జమచేస్తోంది. టెన్త్ తర్వాత ఐటీఐ, పాలిటెక్నిక్ వైపు వెళ్తున్న వారికి కూడా విద్యాదీవెన, వసతి దీవెన అమలు చేస్తోంది. ఇక మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి ఇతర చదువులు చదువుతున్న వారికి పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందిస్తోంది. సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను దేశంలో అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. అలాగే వసతి దీవెన కూడా అందిస్తున్న రాష్ట్రం కూడా ఏపీనే. ఈ కార్యక్రమాల వల్ల ఎక్కడా కూడా చదువులు మానేయాల్సిన పరిస్థితి అన్నది లేదు. ఫలితంగా జీఈఆర్ రేషియో తప్పకుండా పెరుగుతుంది. సుస్థిర ఆర్థిక ప్రగతి లక్ష్యాల సాధనలో ఇవి ప్రతిబింబించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

యూనివర్శిటీల్లో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయడంపై ఆలోచన చేయాలి. సమర్థులైన బోధనా సిబ్బందిని నియమించేందుకు, తద్వారా బోధనా ప్రమాణాలను విశ్వవిద్యాలయాల్లో పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

**ట్రిపుల్ ఐటీలపైనా సీఎం సమీక్ష**

ట్రిపుల్ ఐటీలలో సిబ్బంది నియామకం, ఇతర పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.













# ప్రభుత్వ సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారం: హైకోర్టు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారు చంద్రశేఖర్ నియామకాలపైనా దాఖలైన వేర్వేరు పిటిషన్లపై కలిపి ఉన్నత న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. నిష్ణాతులైన వారినే సలహాదారులుగా నియమిస్తున్నామని ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తుది నిర్ణయానికి ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మెరిట్స్‌పై వాదనలు వినిపిస్తామని ధర్మాసనానికి తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఉద్యోగుల టీఏ, డీఏ కోసం మరో సలహాదారుడిని నియమిస్తారా? అని ప్రశ్నించింది. సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారమని వ్యాఖ్యానించింది.



**నాలుగు వారాల్లో ఫైనాన్స్ కమిషన్‌ను నియమించండి..**

ఫైనాన్స్ కమిషన్‌ను నియమించాలని కోరుతూ తెదేపా జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి వేసిన పిటిషన్‌పైనా హైకోర్టులో విచారణ జరిగింది. గతంలో విచారణ సందర్భంగా మూడు నెలల్లో ఫైనాన్స్ కమిషన్ నియమిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. సమయం దాటుతున్నా ఇంకా నియమించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేష్ చంద్ర కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించగా.. ఫైనాన్స్ కమిషన్ నియామకానికి సంబంధించి ఫైల్ గవర్నర్ పరిశీలనలో ఉందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. గవర్నర్ నుంచి ఆమోదం వచ్చిన వెంటనే ఫైనాన్స్ కమిషన్‌ను నియమిస్తామని చెప్పారు. అందుకు నాలుగు వారాల సమయం ఇస్తున్నామని, ఈలోపు కమిషన్‌ను నియమించాలని ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరికి వాయిదా వేసింది.

# గత్యంతరం లేకే గవర్నర్‌ను కలిశాం: ఉద్యోగ సంఘం నేత సూర్యనారాయణ

**అమరావతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఉద్యోగ సంఘాల నేతలు కలిశారు. సూర్యనారాయణ, ఆస్కారరావుతో పాటు మరో ఆరుగురు నేతలు వెళ్లి



గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఉద్యోగ సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు.

ఉద్యోగులకు వేతనాలను ప్రతి నెలా మొదటి తేదీనే ఇవ్వాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సూర్యనారాయణ ఆరోపించారు. "ఉద్యోగుల అనుమతి లేకుండా జీపీఎస్‌ను విత్‌డ్రా చేశారు. 90వేల మంది ఉద్యోగుల ఖాతాల నుంచి డబ్బులు తీసుకున్నారు. మేం ప్రశ్నిస్తే సాంకేతిక సమస్య వల్ల జరిగిందని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను కలిసి అన్ని విషయాలు వివరించాం. మా సమస్యలను గవర్నర్ సానుకూలంగా విని కొన్ని సందేహాలు కూడా వ్యక్తం చేశారు. న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం అవమానకరరీతిలో వ్యవహరిస్తోంది. మేమేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను సమాయత్తం చేస్తాం. ఏప్రిల్ నుంచి రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయం ప్రకారం ఆందోళన చేపడతాం. ఆర్థికశాఖ అధికారులు, మంత్రివర్గ ఉపసంఘానికి సమస్యలు చెప్పాం. వారు స్పందించకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బకాయిల చెల్లింపులపై జోక్యం చేసుకోవాలని ఆయన్ను కోరాం" అని సూర్యనారాయణ తెలిపారు.

# మా ప్రాధాన్యం ఓటు బ్యాంకు కాదు.. అభివృద్ధి మాత్రమే : మోదీ



**కర్ణాటక :** 21వ శతాబ్దంలో భారత్ అభివృద్ధికి నీటి భద్రత ఎంతో అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కర్ణాటక యాద్గిర్ జిల్లాలో నీటి పారుదల, తాగునీరుకు సంబంధించి వివిధ అభివృద్ధి కార్యాక్రమాలతో పాటు జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వచ్చే 25ఏళ్లు ప్రతిపౌరుడికి, దేశానికి అమృత కాలమని అన్నారు. ఈ సమయంలోనే అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. 'పొలాల్లో మంచి పంటలు, పరిశ్రమలను విస్తరించుకున్నప్పుడే భారత్ అభివృద్ధి చెందుతుంది. మన ప్రభుత్వ ప్రాధాన్యం ఓటు బ్యాంకు కాదు. అభివృద్ధే మనకు ప్రాధాన్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం (కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారం) ఉంటే రెట్టింపు సంక్షేమం ఉంటుంది. దీనివల్ల కర్ణాటక ఎలా ప్రయోజనం పొందుతుందో మీరు చూడొచ్చు. కర్ణాటకలో గతంలో అధికారంలో ఉన్న పార్టీ (కాంగ్రెస్) అభివృద్ధిని పట్టించుకోలేదు. యాద్గిర్‌తోపాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలను వెనకబడిన ప్రదేశాలుగా ప్రకటించడానికే ఆ పార్టీ తన బాధ్యతను పరిమితం చేసింది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చేటప్పటికి దేశంలో కేవలం 3కోట్ల ఇళ్లకు మాత్రమే కుళాయి ద్వారా నీళ్లు వచ్చేవని.. ప్రస్తుతం 11కోట్ల ఇళ్లకు అందుతున్నాయని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీకి ఈ ఏడాది మే లోపే ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అక్కడ 224 స్థానాలుండగా కనీసం 150 చోట్ల విజయం సాధించాలని భాజపా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఈ నెలలోనే రాష్ట్రంలో రెండోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బళ్లిలో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మోదీ.. భారీ రోడ్‌షో కూడా నిర్వహించారు. తాజాగా రూ. పదివేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభ, శంకుస్థాపనలు చేశారు.

# ఈనెల 28న తిరుమలలో రథసప్తమి వేడుకలు

**తిరుమల:** తిరుమలలో ఈనెల 28న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. సూర్య జయంతి సందర్భంగా శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినం జరగనుంది. ఈ సందర్భంగా ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రథ సప్తమి పర్వదినం నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.

**వాహన సేవల వివరాలు..**

- ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.
- ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.
- ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గరుడ వాహనం.
- మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం.
- మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.
- సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.
- సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.
- సాయంత్రం 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం

# తలబొప్పి పలికించిన తత్త్వం

తలబొప్పి కడితే కానీ తత్త్వం బోధపడదంటే ఇదే. పాలు పోసి పెంచిన తీవ్రవాద సర్పం తన మెడకే చుట్టుకొంటూ, అస్తవ్యస్త విధానాలతో ఆర్థికంగా నట్టేట మునిగాక పాకిస్తాన్ తెలివి తెచ్చుకుంటున్నట్టుంది. నిరుడు పగ్గాలు పట్టిన ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నోట హఠాత్తుగా ఊడిపడ్డ భారత్‌తో శాంతి చర్చల మాట చూస్తే అలాగే అనిపిస్తోంది. రెండురోజుల పర్యటనకు వెళ్ళిన ఆయన దుబాయ్ వార్తాఛానల్ 'అల్ అరేబియా'తో సోమవారం మాట్లాడుతూ భారత్‌తో మూడు యుద్ధాలతో గుణపాఠాలు నేర్చామనీ, నిజాయతీగా శాంతి చర్చలు జరపాలనీ, ఉభయులకూ మిత్రదేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మధ్యవర్తిగా వ్యవహరించాలనీ అన్నారు.

కానీ, ఆ మర్నాడే పాక్ ప్రధాని కార్యాలయం హడావిడిగా వివరణనిచ్చింది. కశ్మీర్‌లో 'చట్టవిరుద్ధ చర్యల'పై భారత్ వెనక్కి తగ్గితేనే చర్చలంటూ మెలికపెట్టింది. తప్పంతా తమదేనని అనిపించుకోవడం ఇష్టం లేని శక్తిమంతమైన సైనిక వర్గాలు ఒత్తిడి తేవడంతో పాక్ పాలకులు అలా స్వరం సవరించుకోవాల్సి వచ్చింది. కానీ అసలంటూ చర్చల ప్రస్తావన రావడం విశేషమే.

భారత్‌తో శాంతి నెలకొంటేనే పాక్ ఆర్థికవ్యవస్థకు లాభమని షెహబాజ్, ఆయన సోదరుడైన మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌లు తరచూ చెబుతుంటారు. కానీ, భారత్‌తో చేసిన మూడు యుద్ధాలతో బుద్ధి వచ్చిందనీ, వాటి వల్ల కష్టాలు, కన్నీళ్ళు, నిరుద్యోగం, పేదరికమే దక్కాయనీ ఒక పాకిస్తానీ పాలకుడు అనడం ఇదే తొలిసారి. అందుకే, షెహబాజ్ తాజా మాటలు తరచూ చేసే శుష్క ప్రకటనల కన్నా భిన్నమైనవి, ప్రాధాన్యమున్నవి.

అందులోనూ ఆర్థిక కష్టాల్లో 300 కోట్ల డాలర్ల మేర భుజం కాస్తున్న 'సోదర' దేశం యూఏఈని శాంతిసంధాతగా రమ్మనడమూ కీలకమే. నిజానికి, దాయాదుల మధ్య తెర వెనుక చర్చల ప్రక్రియకు మధ్యవర్తి పాత్ర తమ దేశమే పోషించిందని యూఏఈ ఉన్నత దౌత్యాధికారి 2021లో బయటపెట్టారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ మద్దతు నిచ్చాయన్నారు. మళ్ళీ ఆ సోదర దేశాన్నే పాక్ సాయం కోరింది.

నిజాయతీ ఎంత ఉందో కానీ, ఇన్నాళ్ళకు పాక్ పాలకులు సరైన దోవలో ఆలోచిస్తున్నారు. డాలర్ నిల్వలు పడిపోతూ, శ్రీలంక బాటలో పాక్ కూడా దివాళా తీసే ప్రమాదపుటంచున ఉంది. ఈ నేపథ్యంలోనే 'అణ్వస్త్ర దేశాల మధ్య యుద్ధం చెలరేగితే, ఏం జరిగిందో చెప్పడానికైనా ఎవరూ మిగలర'న్న ఆకస్మిక జ్ఞానం వారికి కలిగిందనుకోవాలి. నిజానికి, పాక్ చర్చల ఆకాంక్ష, కశ్మీర్ సమస్య పరిష్కారం, చివరకు భారత్‌తో శాంతిస్థాపన ఆలోచనలు కొత్తవేమీ కావు.

జనరల్ పర్వేజ్ ముషారఫ్ పాలనలోనే ఈ కథ కంచి దాకా వెళ్ళినట్టే వెళ్ళి, ఆఖరి క్షణంలో అడ్డం తిరిగింది. అప్పట్లో ఇక్కడ మన్మోహన్ సింగ్ ప్రభుత్వంపై ప్రతిపక్ష బీజేపీ ఒత్తిడి, అక్కడ ముషారఫ్‌ను బలహీనపరిచిన దేశీయ సమస్యలు కలసి బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చాయి. ఆ మధ్య ఇమ్రాన్ ఖాన్ – సైన్యాధ్యక్షుడు జనరల్ బజ్వా ద్వయం కూడా ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని పునఃప్రారంభించాలని ప్రయత్నించింది. కానీ, పాక్ పాలక వర్గాలు పడనివ్వలేదు.

దేశ ఆర్థిక సమస్యలు, తీవ్రవాద 'తెహ్రీక్–ఎ–తాలిబన్ పాకిస్తాన్' (టీటీపీ) తలనొప్పి, పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాల్లో మార్పులు– ఇలా అనేకం శాంతి గీతాలాపనకు కారణం. పశ్చిమాసియాలో కీలకమైనవీ, పాక్‌కు 'సోదర' దేశాలైన యూఏఈ, సౌదీ అరేబియా తాజా పరిస్థితుల్లో భారత్‌కు దగ్గరయ్యాయి. దీంతో, పాక్ రూటు మార్చక తప్పట్లేదు. పైగా, భారత్‌తో శాంతి నెలకొంటే వాయవ్యాన తలనొప్పిగా మారిన తాలిబన్లపై దృష్టి పెట్టవచ్చు.

ఈ ఏడాదే పాక్‌లో ఎన్నికలు జరగనున్నందున ఈ శాంతి వచనాలు ఊహించదగ్గవే. అధికారం కోరే ప్రతి పార్టీ ఓటర్లకు గాలం వేస్తూ, ఎన్నికల మేనిఫెస్టోలో భారత్‌తో శాంతిస్థాపన అంశాన్ని చేర్చడం షరా మామూలే. గత ఎన్నికల్లో ప్రధాని పీఠానికి పోటీపడ్డ ముగ్గురూ ఆ వాగ్దానమే చేశారు. ఇప్పుడు ఎన్నికల వేళ షెహబాజ్ అదే పల్లవి అందుకున్నట్టున్నారు.

కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని రద్దు చేస్తూ 2019 ఆగస్టులో తీసుకున్న నిర్ణయాన్ని భారత్ పునః సమీక్షించే అవకాశం లేదు. అది మినహాయించి, జమ్ము–కశ్మీర్‌ల రాష్ట్ర హోదా పునరుద్ధరణ లాంటివి కోరుతూ చర్చలంటే కథ కొంత ముందుకు నడుస్తుంది. అదే సమయంలో యూఏఈ సహా ఉభయ మిత్రులూ, తెర వెనుక శక్తిమంతులూ ఎందరున్నా... అంతర్గత అంశమైన కశ్మీర్‌పై అంతర్జాతీయ జోక్యం మనకు సమ్మతం కానే కాదు. అది గుర్తెరిగి ప్రవర్తిస్తేనే తాజా ప్రతిపాదనకు సార్థకత. పీఎంఓ ప్రకటన అటుంచి, చర్చలకు కట్టుబడి ఉన్నామని షెహబాజ్ బృందం చేతల్లో చూపాలి.

పాక్‌తో గత అనుభవాల దృష్ట్యా ఆ దేశం నేర్చుకున్నట్టు చెబుతున్న గుణపాఠాల పట్ల భారత్‌కు అనుమానాలు సహజమే. అయితే, అనాలోచితంగా శాంతి ప్రతిపాదనకు అడ్డం కొట్టాల్సిన పని లేదు. దౌత్య, వాణిజ్యపరంగా ముందుగా చేయాల్సినవీ చాలానే ఉన్నాయి. 2019 ఆగస్ట్ పరిణామాల తర్వాత ఇరుదేశాల రాజధానుల్లోనూ హైకమిషనర్లు లేరు. కింది సిబ్బందే బండి నడుపుతున్నారు.

పరస్పర విశ్వాసం పాదుగొల్పే చర్యల్లో భాగంగా రెండుచోట్లా హైకమిషనర్ల నియామకం జరగాలి. వీసాలపై షరతుల్ని సడలించాలి. సాంస్కృతిక, క్రీడా సంరంభాలను పునరుద్ధరించాలి. ముఖ్యంగా తీవ్రవాదానికి కొమ్ము కాయబోమని పాక్ నమ్మకం కలిగించాలి. శాంతి పథంలో సాగాలంటే అది అతి ముఖ్యం. అందుకు పాక్ రెండడుగులు ముందుకు వేస్తే, నాలుగడుగులు వేయడానికి శాంతికాముక భారతావని సదా సిద్ధంగానే ఉంటుంది.

# సర్కిల్ పేట ఆర్.సి.యం చర్చి 39 వ వార్షికోత్సవం

**(వి న్యూస్ మచిలీపట్నం):** వార్షికోత్సవం సందర్భముగా గ్రామస్తులకు జరిగిన మేలులకు కృతజ్ఞతగా దివ్యపూజ బలిని మచిలీపట్నం రెవ ఫాదర్ లాము జయరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. కృష్ణాజిల్లా, కరస్పాండెంట్, సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ రెవ. ఫాదర్. వి. జోజి బాబు, రెవ. ఫాదర్. జానీ డిక్రీజ్ ప్యారీస్ ప్రస్ట్ శారదానగర్, రెవ. ఫాదర్ జోజ రెడ్డి కరస్పాండెంట్ పల్లోటి స్కూల్ రెవ్, పా. రవిశాస్త్రి తరంగిణి మాత రెవ ఫాదర్ . ఎమ్ జోసఫ్ ప్యారీస్ ఫస్ట్ చల్లపల్లి రెవ. ఫాదర్ జాకోబ్ ప్యారిస్ కూచిపూడి. రెవ.ఫాదర్ . ఎస్.



జీవన్రెడ్డి ప్యారీస్ ఫస్ట్ కొంకేపూడి , రెవ ఫాదర్. క్రీస్తు దాస్ అసిస్టెంట్ ఫస్ట్, మంగినపూడి. 19 గ్రామముల నుండి ఉపదేశులు వచ్చారు. యస్ సుబ్బరావు, కె. ఠాగూర్. జి. చిన్నప్ప. డి. ఏసుబాబు, జ,రాజారావు , ఎస్. అప్పన్న , పి. సిమోను , కె. విజయ్ కుమార్, యమ్. యోహాను .డి. విజయ్ కుమార్ వచ్చారు. ఈ కార్యక్రమంలో హోలీ క్రాస్ సిస్టర్స్, ఫ్రాన్సిస్, ఫ్యామిలీ, సిస్టర్స్, నిర్మల కాన్వెంట్ సిస్టర్స్ వి వెంట్ పాల్ సొసైటీ సభ్యులు సలహా మండలి సభ్యులు క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఏపీలో స్మార్ట్‌మీటర్ల ప్రక్రియను విరమించుకోవాలి

**(విన్యూస్, విజయవాడ):** రాష్ట్రంలో దాదాపు 1 కోటి 89 లక్షల మంది వినియోగదారులున్నారు. 2025 మార్చి నెలలోపు నివాస గృహాలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు తదితరాలన్నింటికీ విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లు పెట్టాలనే ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ప్రతిపాదించింది. నరేంద్రమోడీ ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ సంస్కరణలలో భాగంగా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనం కలిగించేందుకే ఈ స్మార్ట్‌మీటర్ల ప్రతిపాదన తెచ్చారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఖర్చు రాష్ట్రంలోని వినియోగదారులపై వేయడమే కాకుండా, ముందుగానే అడ్వాన్స్ చెల్లించి మాత్రమే విద్యుత్‌ను ప్రీపెయిడ్ తరహాలో వినియోగించుకోవాలి. అదేవిధంగా విద్యుత్ వినియోగించే సమయాన్ని బట్టి విద్యుత్ రేట్లు నిర్ణయించే పద్ధతి తీసుకురావడం కోసమే ఈ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ విధానం వల్ల విద్యుత్ వినియోగదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదముంది.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రివాంప్‌డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్‌ఎస్) ద్వారా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ పంపిణీ సంస్థలు తెలిపాయి. స్మార్ట్‌మీటర్‌ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల నుండే వసూలు చేస్తామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రకటించారు. ఫలితంగా మీటర్ల కొరకు ఖర్చు పెట్టే రూ.13,502 కోట్ల భారం వినియోగదారులపై పడుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకం నుండి రూ.5480 కోట్లు సబ్సిడీ వస్తుందని చెబుతున్నప్పటికీ, మిగిలిన వేల కోట్ల రూపాయల ఖర్చంతా కూడా వృధానే.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలకు తలొగ్గి రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నది. విద్యుత్ పంపిణీలో ప్రైవేటు కంపెనీలకు అవకాశం కల్పిస్తూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం దాసోహమనడం దుర్మార్గం. రానున్న కాలంలో విద్యుత్ పంపిణీ రంగంలోకి రానున్న కార్పొరేట్ ప్రైవేటు కంపెనీలకు అనుకూలంగా ఉండేందుకుగాను ప్రజల సొమ్ముతో ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించారనేది బహిరంగ రహస్యం.

ముందుగా ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, అలాగే 200 యూనిట్ల పైన వినియోగించే నివాస గృహాలు, అమృత్ పట్టణాలు, నగరాల్లో వినియోగదారులు అందరికీ స్మార్ట్ మీటర్లు పెడతామని ప్రకటించారు. కానీ దశలవారీగా రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్లు బిగించడం తప్పనిసరి చేస్తారు. ప్రస్తుతం ఉన్న ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి విద్యుత్ వినియోగించుకున్న తర్వాత 14 రోజులకు బిల్లు చెల్లించే స్థితి నుండి ఈ ప్రీపెయిడ్ విధానం తీసుకురావడం వలన ప్రజలపై పెనుభారం పడడమే కాకుండా, పలు ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ విధానం విద్యుత్ వినియోగదారులపై గుదిబండ మోపడమే. ఈ ప్రీపెయిడ్ పద్ధతి వలన డబ్బు చెల్లించకపోతే అత్యధిక మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. నిరుపేదలకు కరెంటు అనేది అందని ద్రాక్షగా మారుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, పంచాయతీలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వం నిధులు ఇవ్వక, ముందుగా డబ్బు చెల్లించకపోతే కార్యాలయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. స్థానిక సంస్థల్లో వీధిలైట్లు, మంచినీటి సరఫరా వంటి సేవలు నిలిచిపోయే ప్రమాదముంది.

ప్రముఖ పారిశ్రామికవేత్త ఆదానీ గుజరాత్‌లో స్మార్ట్‌మీటర్ల తయారీ సంస్థను ఏర్పాటు చేయబోవడంతో, ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఎవరి ప్రయోజనాల కోసమో అర్థమవుతోంది. వ్యవసాయరంగంలో నీటి మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ పూర్తిగా విఫలమైంది. వ్యవసాయానికి అందించే ఉచిత విద్యుత్‌ను దశలవారీగా ఎత్తివేయడానికి ప్రభుత్వాలు చేసిన కుట్రలో భాగమే ఈ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారుల నుండి 3 నెలల బిల్లు డిపాజిట్ రూపంలో వసూలు చేశాయి. బిల్లులు పెరిగిన ప్రతిసారి అదనపు డిపాజిట్లు కూడా బలవంతంగా వసూలు చేస్తున్నాయి. మరోసారి రాష్ట్ర ప్రజలపై స్మార్ట్‌మీటర్ల పేరుతో భారాన్ని మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

కావున రాష్ట్ర ప్రజల, విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఏపీలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియను విరమించే విధంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

# మీడియా రంగంలో అవకాశాలను వినియోగించుకోవాలి

## - ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**(విన్యూస్, విజయవాడ):** ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, అత్యాధునిక టెక్నాలజీతో అభివృద్ధి చెందుతున్న మీడియా రంగంలో వున్న అవకాశాలను వినియోగించుకోవాలని మేరీ స్టెల్లా కళాశాల జర్నలిజం విభాగం విద్యార్థులనుద్దేశించి ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడారు. తన 40 ఏళ్ళ జర్నలిజం ప్రస్థానంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నామని, వృత్తిలో రాణించాలంటే ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ సమాజంలో జరిగే పరిస్థితులపై అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, విజయవాడ, మేరి స్టెల్లా కళాశాల జర్నలిజం విభాగం సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన సదస్సులో "జర్నలిజం మౌలిక సూత్రాలు – విలువలు" అనే అంశంపై ప్రసంగించారు. అంతర్జాతీయ మీడియా సంస్థలలో పని చేయాలంటే డిజిటల్ సాంకేతికతలో వస్తున్న మార్పులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, అందుకోసం విదేశీ యూనివర్సిటీలలో చదువుకోవాలన్న ఆసక్తి కలిగిన ఎపి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ఎపి ఎన్నార్టీ అధ్యక్ష్యులు వెంకట్ మేడపాటి అన్నారు. ఎపి రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని.. విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలను ఎన్నార్టీఎస్ నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలుపుతూ ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ను మేరి స్టెల్లా కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రెస్ అకాడమి సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు. కళాశాల యాజమాన్యం సిస్టర్ స్లీవా తుమ్మ, సిస్టర్ సహాయ, శరత్ చంద్ర, ఎన్నార్టీఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ దండమూరి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ ఇన్సూరెన్స్ జాతీయీకరణ దినోత్సవం 'క్యాండిల్ లైట్ ప్రదర్శన'




**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏ ఐ ఐ ఈ ఏ) పిలుపుమేరకు, జీవిత బీమా జాతీయీకరణ దినోత్సవాన్ని మచిలీపట్నం నందు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీమా రంగాన్ని కాపాడుకుంటామని ఎల్ఐసి ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి ప్రతిజ్ఞ చేశారు. "క్యాండిల్ లైట్"తో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రైవేట్ రంగంలో ఇన్సూరెన్స్ కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టాలని, ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాలనే ధ్యేయంతో జనవరి 19వ తేది న 1956లో అప్పటి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వం 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది పేర్కొన్నారు. అనంతరం 01.09.1956వ తేదిన పార్లమెంట్లో ప్రత్యేక చట్టం ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)ను ఏర్పాటు చేసిందని వివరించారు. ఎల్ఐసి ఏర్పడిన నాటినుండి నేటివరకు అనేక సవాళ్ళను ఎదుర్కొని ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకొరకే అనే లక్ష్యంతో అనేక ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. పాలసీలు మరియు ప్రీమియం ఆదాయం సేకరణ విషయంలో ఇప్పటికీ ఎల్ఐసి దేశంలో అగ్రగామిగా ఉందన్నారు.

అద్భుత పనితీరును జాతీయ ఇన్సూరెన్స్ రంగం ప్రదర్శిస్తున్నప్పటికీ దీనిని బలహీన పరిచే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోందని విమర్శించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పేరుతో కీలకమైన ఆర్థిక రంగంలోకి ఎఫ్డిఐలను అనుమతించటం దేశ ఆర్థిక సార్వభౌమత్వానికి చేటు అని, ఇది ఇన్సూరెన్స్ రంగ జాతీయకరణ లక్ష్యాలకు విఘాతం కల్గిస్తుందని తెలియపరిచారు. ఎల్ఐసిని పరిరక్షించుకుంటాం' అనే నినాదంతో కూడిన బ్యాడ్జీలు ధరించి ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించటంతో పాటు, ఐసిఇయు ఆధ్వర్యంలో నిర్వహించిన 'క్యాండిల్ లైట్' ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, బి. శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు, ఎ. శ్రీనివాస రావు, బిహెచ్. మాధుర్, ఎమ్.వై. వి. ఎస్.ఆర్. సుబ్రమణ్యం, వై. స్వామినాథ్ తదితరులు నాయకత్వం "వహించగా, అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో యోగి వేమన జయంతి

**(వి న్యూస్ మచిలీపట్నం):** ఈడేపల్లి శాఖ గ్రంథాలయంలో యోగి వేమన జయంతి సందర్భంగా, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ శాస్త్రి మాట్లాడుతూ లోక కవి తాత్వికుడు అయిన వేమన తన అనుభవ సారాన్ని పద్య




రూపంలో సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా తేటతెల్లం చేశారని , వేమన పద్యాలు ప్రతి ఒక్కరూ చదివి, తమ జీవితానికి అనుగుణంగా మలచుకోవాలని హితవు పలికినారు ..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చదువులు , గ్రంథ పాలకురాలు శ్రీమతి కోన వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు...

# ఆధునిక భావ విప్లవకారుడు యోగి వేమన

## - పాపినేని శివశంకర్

**(విన్యూస్, విజయవాడ):** యోగి వేమన ఆధునిక భావ విప్లవకారుడని హేతువును ఆయుధంగా చేసుకొని అంధవిశ్వాసాలు, మూఢనమ్మకాలు, కుల మత మూఢత్వాలపై ప్రజలను చైతన్యవంతులను చేసిన సంఘ సంస్కర్త అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా॥ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రజాకవి యోగి వేమన 371వ జయంతి సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ పాపినేని శివశంకర్ ప్రసంగిస్తూ సి.పి.బ్రౌన్, కట్టమంచి రామలింగారెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మల కృషి ఫలితంగా వేమన పద్యాలు వెలుగులోనికి వచ్చినాయన్నారు. తెలుగు జాతికి దార్శనికతను అందించిన మహనీయులు యోగివేమన అనికొనియారు. శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ జాతీయ ఉద్యమంలో భాగంగా ప్రారంభమైన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం మరలా మరోసారి రావాలని కోరారు. ప్రజాకవి వేమన పద్యాలు నేటికి సజీవంగా ప్రజల హృదయాలలో వున్నాయన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ




ఎంపిక చేసిన 100 యోగి వేమన పద్యాలను ముద్రించి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. ఆటవెలదిలో ప్రతి తెలుగువారికి అర్థమయ్యే సామాన్య భాషలో యోగి వేమన వేలాది పద్యాలను రచించారని తెలిపారు. అరసం జాతీయ నేత పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ యోగి వేమన పద్యాలు ప్రజలలో ప్రశ్నించే లక్షణాన్ని పెంపొందించాయని, హేతువాద దృష్టిని అందించాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా॥ మోదుగుల రవిక్రిష్ణ ప్రసంగిస్తూ పద్య రచనలోకెల్లా మాధుర్యం ఆటవెలదిలో వుందన్నారు. యోగి వేమన ఆధునిక యుగ వైతాళికుడని, ఆధునిక యుగ బుద్ధునిగా వర్ణించారు. హైస్కూలు పాఠ్యాంశాలలో వేమన పద్యాలకు స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రముఖ సాహితీవేత్త డా॥ వి. సింగారావు, ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ. నారాయణరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# హజరత్ హసన్ దాదా షావలి బాబా శుక్రవారం గంధం, శనివారం ఉరుసు



**(వి న్యూస్ రాయచోటి):** రాయచోటి పట్టణంలోని యూసుఫ్ షా ఖాదిరి నగర్ లోని బండ్లపెంట లో జచ్చ బచ్చ అమ్మజాన్ దర్గా వద్ద వెలిసిన హజరత్ హసన్ దాదా షావలి బాబా శుక్రవారం గంధం, శనివారం ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి స్వర్గీయ మహబూబ్ అలీ కుమారులు, దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ షరీఫ్, ఉపాధ్యక్షులు నేలపాటి అన్నయ్య (రిటైర్డ్ మున్సిపల్ సానిటరీ మేస్త్రి) కమిటీ సభ్యులు శ్రీరాములు, హాఫిజుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న మదనపల్లి బసనికొండ పీఠాధిపతులు షహజాద్ బాబా హుసేనీ సాహెబ్ ఆతిథ్యం లో గంధం ఎక్కించ బడును, వచ్చే భక్తులందరికీ ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఉరుసు రోజు రాత్రి 9 గంటలకు మహారాష్ట్ర రాజధాని ముంబై కు చెందిన టివి సింగర్ అద్నాన్ అజీమ్ నాజా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన టివి సింగర్ సిమ్రాన్ తాజ్ ఇద్దరు సంగీత గాయకుల మధ్య గొప్ప ఖవ్వాలి పోటీ ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. గత 26సంవత్సరాలుగాఉరుసుఉత్సవాలుజరుగుతున్నాయని,తన తండ్రి మరణించడంతో ఈ దర్గా ఆలనా పాలనా,బాధ్యతలు తీసుకోవడం జరిగిందని దర్గా అధ్యక్షుడు షరీఫ్ చెప్పారు. పట్టణంలో ఎన్నో మహిమలు చూపిన హసన్ దాదా షావలి బాబా (జఛ్చా బచ్చా) ఉత్సవాలకు హిందూముస్లింసోదరులందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఏపీకి వచ్చిన హిజ్రాలపై దాచేపల్లి లో దాడి




**(వి న్యూస్ దాచేపల్లి):** తెలంగాణకు చెందిన కొందరు హిజ్రాలు ఆంధ్రప్రదేశ్ కి చెందిన హిజ్రాలపై దాడి చేసిన ఉదంత మిది. పల్నాడు జిల్లా ,దాచేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. తెలంగాణలో భిక్షాటనతో వచ్చిన మొత్తంలో సగభాగం అక్కడి సంఘానికి ఇవ్వాలి. దీనికి అభ్యంతరం చెబుతూ ఇటీవల ముగ్గురు హిజ్రాలు దాచేపల్లి వచ్చి జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ హిజ్రాలు సుమారు 100 మంది దాచేపల్లి వచ్చిఇక్కడ జీవనం సాగిస్తున్న హిజ్రాలను కిడ్నాప్ చేసి వారిని మిర్యాలగూడ తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారు. బాధితులు తప్పించుకుని దాచేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రిటైల్ విభాగంలో ఏపీ లో మార్కెట్ లీడర్‌గా ఇండియన్ ఆయిల్




**(వి న్యూస్ విజయవాడ):** రిటైల్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ లీడర్‌గా ఇండియన్ ఆయిల్ నిలిచిందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్టేట్ హెడ్ బి.అనిల్ కుమార్ తెలిపారు. గురువారం కొండపల్లి టెర్మినల్ ఇండియన్ ఆయిల్ కంపెనీ విజిట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయులకు ఇండియన్ ఆయిల్ కంపెనీ లో పైపులైన్‌లు, ఇంధనం నిల్వలు, ఎమెర్జెనీ, ప్రమాదాల నుండి ఎలా రక్షించాలి అనే అంశాలపై క్లుప్తంగా ఇండియన్ ఆయిల్ కంపెనీ రక్షణ అధికారులు వివరించారు. ఇండియన్ ఆయిల్ గురించి బి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ పెట్రోల్ విభాగంలో 34.2%, డీజిల్‌లో 40% వాటాను సొంతం చేసుకుందన్నారు. గృహ ఎల్‌పీజీ వ్యాపారంలో ఇండియన్ ఆయిల్ మార్కెట్ వాటా దాదాపు34.6%గా ఉందన్నారు.ఇండియన్ ఆయిల్ 1570 రిటైల్ ఔట్‌లెట్లతో శక్తివంతమైన మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. దీనికి విజయవాడ, వైజాగ్, రాజమండ్రి, చిత్తూరు, ఒంగోలు, కాకినాడ మరియు గుంతకల్‌లోని నిల్వ సదుపాయాలు మద్దతు అందించడంతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ఇంధన అవసరాలను గణనీయంగా తీర్చడంలో తోడ్పడుతున్నాయన్నారు. గత మూడు సంవత్సరాలలో ఇండియన్ ఆయిల్ 259 రిటైల్ ఔట్‌లెట్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిందని, ఈ రిటైల్ ఔట్‌లెట్లన్నీ కూడా జరిగే లావాదేవీలను పర్యవేక్షించేందుకు రియల్ టైమ్ డాటా ట్రాన్స్‌ఫర్ మానిటరింగ్ చేత ఆటో మేట్ చేయబడ్డాయన్నారు. ఇండియన్ ఆయిల్ ఇప్పుడు రాష్ట్రంలో 473 రిటైల్ ఔట్‌లెట్లను సోలరైజ్ చేసిందని, ఈ ఔట్‌లెట్ల వ్యవస్థాపక సామర్థ్యం 2700 కిలోవాట్. భారతదేశంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఈ%--%మొబిలిటీ ధోరణికి అనుగుణంగా 138 ఈవీ చార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటుచేసిందన్నారు. ఈ సంవత్సరంలో మరో 200 చార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటుచేయనున్నారన్నారు. ఇండియన్ ఆయిల్ ఇప్పుడు సీఎన్‌జీని సైతం తమ సీజీడీ ఆపరేటర్లతో భాగస్వామ్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో 64 రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మార్కెట్ చేస్తుంది. ఈ సంవత్సరంలో మరో 16 సీఎన్‌జీ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారని తెలిపారు. ఫిక్కీ నుంచి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డును సైతం ఇది అందుకుందని పేర్కొన్నారు. సమావేశంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుని కలిసిన గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

## - మాచర్ల ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని గురజాల నియోజకవర్గం బుధవారం సాయంత్రం మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో గౌరవ అధినేత చంద్రబాబు నాయుడుని కలిసిన పల్నాడు ముఖ్య నేతలు. ఈ మధ్య మాచర్లలో జరిగిన సంఘటనలు, నాయకుల పై పెట్టిన కేసులు, తర్వాత కోర్టు ఇచ్చిన బెయిల్ వ్యవహారం ఇవన్నీ కూడా అధినేత తో చర్చించడం జరిగింది. పార్టీ క్యాడర్ ఇటువంటి పరిస్థితుల్లో అధైర్య పడకుండా దీపికా ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది మాచర్లలో కూడా. తప్పకుండా పార్టీ కార్యకర్తలు కూడా ధైర్యంగా ఉన్నారని చెప్పటం జరిగింది. ఎటువంటి పరిస్థితుల్లో మనం మాచర్ల, గురజాల రెండు గెలుస్తున్నాం. జాగ్రత్తగా మీరు కార్యకర్తలకు భరోసాగా ఉండండి ఇద్దరూ. నేను పూర్తిగా మీకు అండదండలుగా ఉంటానని చంద్రబాబు నాయుడు ఇద్దరికీ చెప్పటం జరిగింది.

# కేపటి లెవెల్ -2 లో కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం..



**(వి న్యూస్ కైకలూరు) :** స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో కేపటి ఒలంపియాడ్ లెవెల్ 2 లో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. దీనిలో భాగంగా 10,000 రూపాయలు క్యాష్ ప్రైజ్- 5, బంగారు పతకాలు -27, మెరిట్ సర్టిఫికెట్లు-56 మంది విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి. సురేంద్ర మాట్లాడుతూ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరచడంలో శ్రీ చైతన్యకు పోటీ ఎవరూ లేరని ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇంచార్జ్ ఎస్.పార్థసారధి , రీజినల్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉదయ్ భాస్కర్ , పాఠశాల ఏవో పి. దానయ్య , డీన్ సిహెచ్. వెంకటేశ్వరరావు , సి.ఇంచార్జ్ పి.నవీన్ కుమార్ , విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్మనెంట్ చేయడానికి సిఫార్సు చేయండి ఎంపీ ఆదాలకు వినతి



**(వి న్యూస్ నెల్లూరు):** వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్ల, ఫార్మసిస్టుల అసోసియేషన్ నెల్లూరు జిల్లా నేతలు నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ని గురువారం ఆయన నివాసంలో కలిశారు. తమను రెగ్యులర్ చేయాలని, మంత్రుల కమిటీ కి సిఫారసు చేయాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రసూల్, పవన్ కుమార్, చంద్రమౌళి, నాగరాజు, హరిబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించిన దినాలను విజయోత్సవాలుగా జరుపుకోవాలి







**(వి న్యూస్ చల్లపల్లి):** జీవితంలో ప్రతి ఒక్కరూ జీవితంలో లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించిన దినాలను జీవితంలో విజయోత్సవ దినాలుగా జరుపుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరి 21 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా. చల్లపల్లిలో ని సీయోను వృద్ధాశ్రమంలో సురేష్ బాబు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ జీవితంలో పుట్టుక అనేది ప్రాధాన్యతమైన అంశం కాదని, మనుషులతో పాటు అనేక జీవరాశులు భూమి మీద పుడతాయని అన్నారు.పుట్టుకను సార్థకత చేసుకునేలా లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించిన రోజు ను మాత్రమే జీవితంలో ముఖ్యమైన దినంగా భావించాలని అన్నారు. జీవితంలో అలాంటి ముఖ్యమైన దినాలను సమాజహిత కార్యక్రమాలుగా, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు గా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.భాస్కరరావు ,మేడేపల్లి సుబ్బారావు ,జి.కోటేశ్వరరావు, ఆశ్రమం నిర్వాహకులు శీలం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**అద్దెకు ఇవ్వబడును**

జిల్లా కోర్టు సాయిబాబాగుడి ఎదురురోడ్డులో తూర్పు ఫేస్‌లో 1,2 ఫ్లోర్లలో కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. బ్యాంకులకు, డాక్టర్లకు మొ॥గు వారు సంప్రదించండి. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 7997883575 9347576464 9515237110

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
-----------
సంప్రదించండి 9848667347

**ఆర్గానిక్ తేనె**
సెల్: 7981850205



ఆర్గానిక్ తేనె
మచిలీపట్నంలో... ఆర్గానిక్ తేనె కోసం సంప్రదించండి: 7981850205

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822



**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

**స్థలం అమ్మబడును.**
డోకిపర్రు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలో నిడుమోలు-కౌతవరం మెయిన్ రోడ్డులో 16సెంట్ల భూమి అమ్మకానికి కలదు. 60-120 సైజులో గల కమర్షియల్ భూమి కావల్సిన వారు వెంటనే సంప్రదించండి: సంప్రదించండి: 7997883575 9347576464

# రాష్ట్ర విజేతగా మచిలీపట్నం నడకల గాంధీ



**(వి న్యూస్ మచిలీపట్నం):** రాష్ట్రస్థాయి వృద్ధుల నడక పోటీల్లో విజేతకు గురువారం మచిలీపట్నంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. చిలకలపూడి వాస్తవ్యుడు నరహరిశెట్టి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ(73) రాష్ట్రస్థాయి వృద్ధులనడక పోటీలలో రెండు ఈవెంట్లలో ప్రథమ స్థానం, మూడవ ఈవెంట్ లో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. సంక్రాంతి పురస్కరించుకుని నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వృద్ధుల నడక పోటీలలో 73 సంవత్సరాల కరంచంద్ గాంధీ గాంధీ 10,000 మీటర్ల ఈవెంట్, ఐదువేల మీటర్ల ఈవెంట్లో ప్రథమ స్థానాన్ని, 15 వేల మీటర్ల ఈవెంట్లో ద్వితీయ స్థానాన్ని సాధించి జాతీయ నడక పోటీలకి ఎన్నిక కావడం అభినందనీయమని బాలాజీ అన్నారు. మార్చిలో న్యూఢిల్లీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గాంధీ ప్రథమ స్థానం కైవసం చేసుకుని మచిలీపట్నం పేరును జాతి స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా అనేక పోటీల్లో పాల్గొన్న తనకు పలు అవార్డులు రావడం జరిగిందని, జీవితంలో నడక కీలకమైందని అన్నారు. ప్రతి ఒక్కరు నడకపై దృష్టి సారించినప్పుడు ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గరిమెళ్ళ ప్రభాకర్ రావు, కమ్మిలి విజయకుమార్, జొన్నలగడ్డ వెంకట నాగరాజు, శీరంశెట్టి పవన్,లంకిశెట్టి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరపున కరంచంద్ గాంధీని సన్మానించి మెమొంటో అందజేశారు.

# మాజీ పార్లమెంటు సభ్యులు కేపీ రెడ్డయ్యకు ఘన నివాళులు



**(వి న్యూస్ మచిలీపట్నం)** : బందరు నియోజకవర్గం యాదవ సేవా సంఘం కార్యాలయంలో కీర్తిశేషులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొలుసు పెద్ద రెడ్డయ్య సంతాప సభ జరిగింది. సంఘ అధ్యక్షులు వల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రెడ్డయ్య పార్లమెంట్ సభ్యులు గాను జిల్లాకి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పల్లపాటి వెంకట్రావు,మాజీ కార్పొరేటర్ నాలి మాధవ, బొర్ర శ్రీనివాసరావు,వీర్ల నరసింహారావు, పచ్చిగోళ్ళ వసంత్,గొరిపర్తి రాము, దేవన బోయిన కృష్ణారావు, బోయిన వెంకటేశ్వర్లు, యంపరాల సత్యనారాయణ, బచ్చుల రాజేష్,నాగనబోయిన రవి, డొక్కు నందకుమార్,డొక్కు తాతారావు, బోయిన గంగరాజు, కొణతం వీర నాగేశ్వరరావు, బచ్చుల శివ ,బచ్చుల గోవిందు,సంద్రం సూర్యప్రకాశరావు,నెరుసు బాలరాజు, బచ్చుల రమేష్, తిరుమలరావు, బోయిన (ఎర్ర )ఎంకన్న, బచ్చుల హరి, పల్లపాటి శివ,కారుమూరి నాగేశ్వరరావు,బోయిన రమేష్,గొరిపర్తి పవన్ కుమార్, బొజ్జల విష్ణు, దేవన బోయిన శివ, ఆళ్ల దుర్గారావు, జొన్నలగడ్డ భీమరాజు, జొన్నలగడ్డ శోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేపీ రెడ్డయ్యకు నివాళులు అర్పించిన రాధారంగా మిత్రమండలి



**(వి న్యూస్ కారకంపాడు):** కారకంపాడు మాజీ పార్లమెంటు సభ్యులు కీర్తిశేషులు కే. పి. రెడ్డయ్య యాదవ్ ఆకస్మిక మరణానికి రాధా రంగా మిత్రమండలి మచిలీపట్నం కమిటీ సభ్యులు రెడ్డయ్య స్వగ్రామమైన కారకంపాడు లో ఆయన కుమారుడైన ఉయ్యూరు శాసనసభ్యులు కేపి సారధి ని కలిసి పరామర్శించి సానుభూతిని తెలియజేస్తూ ఆయన మృతి మచిలీపట్నంలో రాధా రంగా మిత్రమండలికి తీరని లోటు అని గతంలో స్థానిక రేవతి సెంటర్ నందు ఆనాడు నిర్మించిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని రెడ్డయ్య పంపించినారని రాధా రంగా మిత్రమండలి కృష్ణా జిల్లా అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు తెలియజేసినారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ మాకు దూరమైన ఎప్పటికీ మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తూ రెడ్డయ్య పవిత్ర ఆత్మ శాంతించాలని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే సారధి ని కలిసిన వారిలో బుల్లెట్ ధర్మారావు, మత్తి వెంకటేశ్వరరావు ,తలారి నాగమల్లేశ్వరరావు, కటకం ఆంజనేయులు,గుడిసేవ విజయ్ కుమార్ ,తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఆధునిక భావ విప్లవకారుడు యోగి వేమన : పాపినేని శివశంకర్




**(వి న్యూస్ గుంటూరు):** యోగి వేమన ఆధునిక భావ విప్లవకారుడని హేతువును ఆయుధంగా చేసుకొని అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, కుల మత మూఢత్వాలపై ప్రజలను చైతన్యవంతులను చేసిన సంఘ సంస్కర్త అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన గుంటూరులో ని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ప్రజాకవి యోగి వేమన 371వ జయంతి సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. పాపినేని శివశంకర్ ప్రసంగిస్తూ సి.పి.బ్రౌన్, కట్టమంచి రామలింగారెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మల కృషి ఫలితంగా వేమన పద్యాలు వెలుగులోనికి వచ్చినాయన్నారు. తెలుగు జాతికి దార్శనికతను అందించిన మహనీయులు యోగివేమన అనికొనియారు. శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ జాతీయ ఉద్యమంలో భాగంగా ప్రారంభమైన సాంస్కృతిక పునర్జీవన ఉద్యమం మరలా మరోసారి రావాలని కోరారు. ప్రజాకవి వేమన పద్యాలు నేటికి సజీవంగా ప్రజల హృదయాలలో వున్నాయన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఎంపిక చేసిన 100 యోగి వేమన పద్యాలను ముద్రించి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. ఆటవెలదిలో ప్రతి తెలుగువారికి అర్థమయ్యే సామాన్య భాషలో యోగి వేమన వేలాది పద్యాలను రచించారని తెలిపారు. అరసం జాతీయ నేత పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ యోగి వేమన పద్యాలు ప్రజలలో ప్రశ్నించే లక్షణాన్ని పెంపొందించాయని, హేతువాద దృష్టిని అందించాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. మోదుగుల రవిక్రిష్ణ ప్రసంగిస్తూ పద్య రచనలోకెల్లా మాధుర్యం ఆటవెలదిలో వుందన్నారు. యోగి వేమన ఆధునిక యుగ వైతాళికుడని, ఆధునిక యుగ బుద్ధునిగా వర్ణించారు. హైస్కూలు పాఠ్యాంశాలలో వేమన పద్యాలకు స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త కన్నా మాస్టర్, మానవత ఛైర్మన్ పావులూరి రమేష్, ప్రముఖ సాహితీవేత్త డా. వి. సింగారావు, ప్రొఫెసర్ కొండవీటి చిన్నయసూరి, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ. నారాయణరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# సీఎంని కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు



**(విన్యూస్ – అమరావతి ):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ ను అయన క్యాంప్ ఆఫీసు లో ఉద్యోగుల సంఘ నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిశారు. నూతన ఎన్నికైన రాష్ట్ర కార్య వర్గ సభ్యులను సీఎంకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, సిహెచ్ పి నాయుడు, ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, ఏ శ్రీనివాస రావు, పి శ్రీనివాస్, మాధవ్ , డి వి రమణ , షరీఫ్ కార్యదర్శులు జగదీష్, సుబ్బారెడ్డి, పాల్గొన్నారు . ఏ నాయుడు , జానకి , తులసీరామ్ , శివ ప్రసాద్, కోశాధికారి రంగారావు, జిల్లా నాయకులూ ఉల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జానపాడు లో ఆగని మట్టి మాఫియా వాహనాలు సీజ్ చేయని అధికారులు





**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు గ్రామంలో ఆగని మట్టి మాఫియా.. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టి తరలింపు, అక్రమంగా మట్టి తవ్వకాలు, ఇళ్ల స్థలాలకు, వెంచర్లకు తరలిపోతున్న మట్టి, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవిన్యూ, మైనింగ్ అధికారులు. అధికారులకు భారీ మొత్తంలో తాయిలాలు మూడు తొండ బట్టే ఎటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమమతి కూడా రవాణా చేస్తున్న వాహనాలను వీటిని సీజ్ చేయకుండా వ్యవహరిస్తున్నారనీ కాబట్టి ఇదే అదునుగా మట్టి మాఫియా రాత్రి, పగలు తేడా లేకుండా కొల్లగొట్టేస్తున్నారు. జానపాడు తో పాటు పిడుగురాళ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఈ తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గతంలో అనేక పత్రికలు, యూట్యూబ్ ఛానల్స్ కథనాలు వేసినప్పటికీ వు అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం-తెలుగు విభాగంలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు




**(వి న్యూస్ విశాఖపట్నం):** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం లో ప్రజాకవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం వేమన జయంతిని అధికారకంగా ప్రకటించటమే కాక జయంతి ఉత్సవాలను అన్ని చోట్ల జరపాలని ప్రభుత్వం నిర్ణయించటం తెలుగు భాషా,సాహిత్యాభిమానుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన డా యల్ బి కళాశాల తెలుగు విశ్రాంతాచార్యులు డా మరడాన సుబ్బారావు మాట్లాడుతూ వేమన దేశియ కవిత్వంలో కవిత్వం అల్లి లోకరీతిని,నీతినీ తెలియజేసి ప్రజల జీవనాడిని తెలిపిన లోకకవి అన్నారు.ప్రజలలో నిరంతరం తిరుగుతూ సమస్త విషయాలపట్ల స్పృహను పెంచుకొని సమాజంలోని లొసుగులను స్వార్ధపూరిత ప్రజాజీవన విధానాన్ని ఎండగడుతూ చక్కని చిక్కని అలతిఅలతి పదాలతో పద్యాలల్లి సమాజ చైతన్యానికి ,సంఘసంస్కరణ దృక్పధానికి నాంది పలికారన్నారు.సమాజంలో కుటుంబ సంబంధ భాందవ్యాలను ఎంతో పరిశీలన చేసిన వ్యక్తి అని వ్యక్తుల మానసిక చిత్తవృత్తిని అన్ని విధాల అవపోసన పట్టి వారి వ్యక్తిత్వాలను మార్చుకొవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించిన మానసిక తత్త్వవేత్త వేమన అనికొనియాడారు.ఆయన పద్యాలలో సూక్తులు దీపశక్తులుగా నిలిచి వెలుగులందించాయన్నారు.వేమనకు సహజంగా కవిత్వం అబ్బటంచేత యతి ప్రాసలు వాటంతటవే సందర్భోచితంగా వచ్చి ఆయా స్థానాలలో పొందికగా చేరాయన్నారు.మనిషి తనకు తోడుగా ఉన్నాడనుకోవటం బలం. ఆ బలాన్ని భగవంతుడుగా భావిస్తూ మనిషి జీవించాడని అయితే కొంతమంది స్వార్ధపరులు ఆ భగవంతుడ్ని భయం గుప్పెట్లో బంధించి దుర్మార్గమైన కులవ్యవస్థను,మూఢాచారాలను,మూఢవిశ్వాసాలను పాదుగొల్పి సమాజాన్ని తనవైపు తిప్పుకొని అధికారాన్ని చెలాయించటానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని చివరకు భగవంతున్ని కూడ వదలకుండా గొప్పగా తిట్టిపోసిన ధైర్యసాహసి వేమన అని ,వేమన తొటి మనిషికి సహాయపడటమే దైవత్వం అని చెప్పిన మహనీయుడు అని తెల్పారు.మనుషుల్లో కులాలు గొప్పవనే ప్రాతిపదిక వదిలి గుణానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేసిన మొదటివ్యక్తి వేమనన్నారు.ఆయన కవిత్వంలో సామెతలు, జాతీయాలు, నుడులు తెలుగు తనాన్ని ఉట్టిపడే విధంగా,సందర్భోచితమైన ఉపమానాలు లోకపరిశీలనానుభవాలకు సంకేతంగా వాడిన సమర్థుడైన కవివేమన అంటూ ఆయన కవితారీతులు గూర్చి వివరించారు.వేమనది సమతాతత్వం అని సర్వమానవ శ్రేయస్సే లక్ష్యంగా కవిత్వం అల్లారని అటువంటి వేమన పద్యాలను విదేశీయులు వెలికితీసి మనకు అందించారని వారిని తెలుగుజాతి మర్చిపోకూడదన్నారు.దాదాపు 40 దేశాల వాళ్ళు ఆయన పద్యాలను తమ భాషల్లోకి అనువదించుకొని తెలుగు పద్య మాధుర్యాన్ని ,విశేషమైన లోకరీతిని గ్రహించగలిగారన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తూ వేమన సంఘసంస్కరణ భావజాలాన్ని తన రచనల ద్వారా సమాజానికి అందించిన మహనీయుడన్నారు.సమాజంలో ఆనాటి సాంఘీకజీవనంలో ప్రతి అంశాన్ని స్పృజించి సమాజ అభివృద్ధి నిరోధక విధానాలను తూర్పారబడుతూ పదునైన ఈటెలవంటి ఆటవెలది పద్యాలలో సులభశైలిలో అక్షరాయుధాన్ని సంధించి అశుకవితాధారలు కురిపించిన ప్రజాకవి వేమన అని కొనియాడారు.మరో విశిష్ట అతిథిగా హాజరైన సుధారాణి కొండపు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా)ఉత్తర అమెరికా) మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలలో తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ తెలుగు వాళ్ళంతా వసుధైక కుటుంబంగా జీవిస్తున్నామని ముఖ్యంగా అక్కడ పిల్లలకు విశ్వకవియైన వేమన పద్యాలను నేర్పిస్తూ ఆ పద్యాలలోని మాధుర్యాన్ని నీతిబోధక విషయాలను విశ్లేషిస్తూ వివరిస్తున్నామని విద్యార్థులు సులభంగా పద్యాలు నేర్చుకోవటానికి వీలుపడుతుందన్నారు.విదేశయులు కూడ వేమన పద్యాలను నేర్చుకుంటూ ఇంగ్లీష్ రైమ్స్ పాడుకుంటున్నట్లు మన పద్యాలు పాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త పి కన్నయ్య, తెలుగు ఆచార్యులు డా అయ్యు సీతారత్నం,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి),బోధనేతర సిబ్బంది , పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## పబ్లిక్ నోటీస్

నా క్లయింట్ మచిలీపట్నం టౌన్, జలాల్‌పేట, తిక్కిశెట్టి వారి స్ట్రీట్ కాపురస్తులు తిక్కిశెట్టి (లేటు)సాయిబాబు గారి కుమారుడు తిక్కిశెట్టి నాగ వెంకట హనుమంతరావు గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని కృష్ణాజిల్లా మచిలీపట్నం స॥రి॥ వారి యిలాకా మచిలీపట్నం టౌన్, మాచవరం కాపురస్తులు జోగి (లేటు) నాగేశ్వరరావు గారి కుమారుడు జోగి సర్వేశ్వరరావు గారి వద్దనుండి కొనుగోలు చేయు నిమిత్తం విక్రయ అస్వాధీన బయానా ఎగ్రిమెంట్ పొందియున్నారు. సదరు ఆస్థి కృష్ణాజిల్లా మచిలీపట్నం స॥రి॥ వారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెం.1198/2015 రుగా రిజిస్టరు కాబడినది. కావున సదరు ఆస్థిపై ఎవరికైనా, ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న యెడల పది(10)రోజులలోగా తెలుపగలరు. అట్లు రాని యెడల సదరు ఆస్థిని నిష్కేషిత ఆస్థిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ పొందగలడు. తదుపరి వచ్చు అభ్యంతరాలు చెల్లనేరవు. నా క్లయింట్‌ను బైండు చేయజాలవు.

ఆస్థి షెడ్యూలు :

కృష్ణాజిల్లా, మచిలీపట్నం స॥రి॥ వారి యిలాకా, మచిలీపట్నం టౌన్, మాచవరం ఆర్.ఎస్.నెం.243/1,2 ర్లు, మున్సిపల్ వార్డు నెం.15, డోర్‌నెం. 15/337-47రుకు సమీపమున గల చ.గ 483-33లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :-

తూర్పు : జోగి వేణుగోపాలరావు గారి స్థలం అ.50-0లు
దక్షిణం : అ.15లు వెడల్పు గల జాయింటు దారి అ.87-0 లు
పడమర : దాసరి రామారావు, వగైరాల స్థలం అ.50-0లు
ఉత్తరం : భాష్యం పబ్లిక్ స్కూల్. అ.87-0 లు

(ఈ హద్దుల మధ్య చ.గ483-33లు చ.మీ.404-06ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలం)

ఇట్లు,
సాక్షి శశి శ్రీ
అడ్వకేట్,మాచవరం మెట్టు,
మచిలీపట్నం.సెల్:8121268449

మచిలీపట్నం
తేదీ : 19-1-2023


Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279